

మారుతి ప్రొడక్షన్స్
నిర్మాత
ఎ. లక్ష్మీకుమార్
దర్శకత్వం
కె. రాఘవేంద్రరావు B.A.

# కథా సంగ్రహం . . . .

రాజా ఒక మధ్యతరగతి కుటుంబీకుడు. క్రెడిట్ ఫైనాన్స్‌లో ఏజంటుగా పనిచేస్తూ తన సంపాదనతో తల్లిని, పెళ్ళిచేసిన తన చెల్లెల్ని, తమ్ముడిని కనుపాపల్లా చూసుకుంటూ ఇంటి బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ వుంటాడు. అందచందాలతో పాటు మంచి మనసు, సంస్కారం గల రాజా హృదయంలో, లక్ష్మి రఘునందరావు కూతురైన రాణి చోటుచేసుకుంటుంది. ఇద్దరూ పెళ్ళిచేసుకోవడానికి సిద్ధమై వుంటారు.

అదే ఊరిలో వుంటున్న జమీందారు గణపతివర్మ తన తమ్ముడు భూపతివర్మ వ్యసనాలకు బానిసై, తన పరువు, ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నాడని గ్రహించి, ఈ జన్మలో నీ మొహం నాకు చూపించవద్దని శాసిస్తాడు. ఆ మాటలకు రెచ్చిపోయిన భూపతివర్మ తన అన్నను చంపాలని నిర్ణయించుకొంటాడు.

ఒకరోజు గణపతివర్మ రాజా వద్దకువచ్చి ఢిల్లీ ఫ్లైట్‌కు టికెట్ రిజర్వ్ చేయించుకుని వెడుతూ వాన కురుస్తున్న కారణంగా, టాక్సీలు దొరకని సమయంలో రాజాకు తన కారులో లిఫ్ట్ ఇస్తాడు. ఆ రాత్రే గణపతివర్మ హత్యచేయబడినట్లు, తనను అనుమానిస్తూ తన వద్దకు ఎంక్వైరీకి వచ్చిన పోలీసు ఇనస్పెక్టర్ ద్వారా తెలుసుకున్న రాజా షాకవుతాడు.

ఇంటికి బయలుదేరిన రాజాకు మార్గమధ్యంలో విపరీతమైన తలనొప్పిరాగా, డాక్టరు వద్దకు వెళ్తాడు. ఎక్స్‌రే వస్తే విషయం వివరంగా తెలుస్తుందని సాయంత్రం రమ్మనమని చెప్తాడు.

రాణి రాజాతో తన వివాహానికి తండ్రిని ఒప్పించి, సాయంత్రం తనను తప్పకుండా కలవమని రాజాకు ఫోన్ చేస్తుంది. రాణికోసం వెళ్తూ రాజా డాక్టర్ వద్దకు వెళ్తాడు. ఎక్స్‌రే పరీక్షించిన డాక్టర్ రాజాతో ఇది ఒక భయంకరమైన బ్రెయిన్‌ట్యూమర్ వ్యాధని, ఆపరేషను జరగకపోతే ఆకస్మిక మరణం తప్పదని, ఒకవేళ ఆపరేషను చేసుకున్నా అంగవైకల్యము తప్పదని డాక్టరు చెప్తాడు. ఆపరేషన్ చేయించుకుని అంగవైకల్యంతో బ్రతికేకన్నా ఆకస్మికంగా మరణించడమే మంచిదని ఆపరేషను తిరస్కరిస్తాడు రాజా!

తన అన్నను చంపిన హంతకునికి రెండు లక్షలు బహుమతి అన్న భూపతి ప్రకటనను తెలుసుకొన్న రాజా తన కుటుంబ శ్రేయస్సుకోరి ఆ హత్యానేరాన్ని తనపై వేసుకుంటాడు. కోర్టులో సాక్ష్యాలు అనుకూలించగా లక్ష్మి రఘునందరావు రాజాకు ఉరిశిక్ష విధిస్తాడు. విచిత్రమైన సంఘటనలతో రూపొందించబడిన మిగిలిన కథను వెండి తెరపై చూడండి.

# ... పా ట లు ...

పాట 1 రచన : ఆరుద్ర

పాడినవారు : బాలు, సుశీల

అతడు : మాట చూస్తే మామిడల్లం –
మనసు చూస్తే పటిక బెల్లం – ఓ...,సొగసులాడీ–
వెయ్యాలోకే వలపు గొళ్ళెం

ఆమె : ఆదిలోనే అట్టహాసం – చిట్టచివరకు కాళ్ళబేరం
ఓ....గడుసువాడా – ఆపవయ్యా ఆర్భాటం....

అతడు : కస్సుమన్నా పడుచుపిల్ల కన్నెల విందు
అలిగినపుడే ఆడపిల్ల బలే పసందు

ఆమె : కయ్యమాడితేనే తమదు వియ్యమంటాడు
లేదా, మొండిగానె ఏదేదో యుద్ధమంటాడు

॥మాటచూస్తే॥

అతడు : పాలు తేనె కలబోస్తే ఎంత తియ్యన ఎంత తియ్యన
మేను మేను పెనవేస్తే అంత వెచ్చన, అంత వెచ్చన

ఆమె : గులాబీల రేకులెంతో మెత్తమెత్తన
ముల్లు గుచ్చుకుంటె పాడుతాపు కాదె తందనా :

అతడు : ఆకువక్క లేకపోతే నోరు పండదు
గోరువంక లేకపోతే చిలుక వుండదు

ఆమె : ఎండ వడిన దేనికైన నీడవుండదా
ఈ గుండెలోన నీకింత చోటు వుండదా....

అతడు : మాటచూస్తే

ఆమె : ఆదిలోనే అట్టహాసం

**

పాట 2 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : నా యింట వెలసిన మహాలక్ష్మివి
నా కంటి వెలుగైన దీపావళివి
నీ నవ్వు లేకుంటే చీకటేనమ్మా
నీ కమల కన్నీళ్ళు చూడలేనమ్మా ॥నాయింట॥

చరణం 1 నడక నేర్పిన అమ్మ నడిపించుతుంది
తోడబుట్టిన మేము తోడుగా వుంటాము
పసిమనసు ఆశలకు పందిళ్ళు వేస్తాము
నవ్వవే నా తల్లి నా కోసము ॥నాయింట॥

చరణం 2 కన్నీటితో నవ్వు కలిపి చూడమ్మా
ఇన్నాళ్ళ చీకటి వెన్నెలవునమ్మా
కలతలేని నిదురలో గడిచిపోవు రాత్రిలా
కమ్ముకున్న కడగళ్ళు కరిగిపోవునమ్మా ॥నాయింట॥

**

పాట 3 రచన : ఆత్రేయ

పాడినవారు : బాలు, సుశీల

ఆమె : గుండెలోన ఒకమాటుంది గొంతుదాటి రానంటుంది
ఉండలేక పలికి రాక – ఉబ్బి తబ్బిబ్బౌతోంది

అతడు : గుండెలోన ఒకమాటుంది–గొంతుదాటి రానంటుంది
ఉండలేక పలికి రాక – ఉబ్బి తబ్బిబ్బౌతోంది

ఆమె : నిదురలో ఒక కలవచ్చింది
అది తెల్లవారే నిజమయ్యింది, ఆ
నిజం నీతో చెప్పవస్తే – నిండు మనసు మూగబోయింది

అతడు : మూగబోయిన మనసులోన–రాగమేదో వుంటుంది, ఆ
నిజం మనకు తెలిసేలోగా నిదుర మళ్ళీ వస్తుందీ....

ఆమె : ఆడపిల్లకు పూలూ బొట్టూ – అదనపు అందాలు
మనసు యిచ్చే మనిషివస్తే – మారుతాయి అర్థాలు

అతడు : మనసు యిచ్చిన మనిషితోటి – మనుగడే ఆనందం
నొసటి రాత రాసే వాడికె – తెలుసు దాని అర్థము....

పాట 4 రచన : ఆచార్య ఆత్రేయ
పాడినవారు : పి. సుశీల

పల్లవి : మా యింట వెలసిన మహాలక్ష్మివి
నా కంటి వెలుగైన దీపానివి
నీ నవ్వు లేకుంటే చీకటేనమ్మా
నీ కనుల కన్నీరు చూడలేనమ్మా ||మా యింట||
చరణం 1 కన్నీటితో నవ్వు కలిపి చూశమ్మా
ఇన్నాళ్ళ చీకటి వెన్నెలవునమ్మా
కలతలేని నిదురలో గడచిపోవు రాత్రిలా
కమ్ముకున్న కడగళ్ళు కరిగిపోవునమ్మా ||మా యింట||
చరణం 2 అన్నయ్య వస్తాడు ఆనందం తెస్తాడు
తోడబుట్టిన నాకు తోడుగా వుంటాడు
కన్నతల్లి కలలన్నీ కనుల విందు చేస్తాడు
ఈ బాబు మాటలు నమ్మవా అమ్మా ||మా యింట||

పాట 5 ** రచన : ఆత్రేయ
పాడినవారు : బాలు, సుశీల

ఆమె : కోటిజన్మల ఆనందం - శతకోటి జన్మల అనుబంధం
నీవు నేనై వెలిశాము - నేడు మళ్ళీ కలిశాము
రాజా .... ఓ నా రాజా .... ....
అతడు : కోటిజన్మల ఆనందం - శతకోటి జన్మల అనుబంధం
నీవు నేనై మిగిలాము - నేడు మళ్ళీ కలిశాము
రాణీ .... ఓ నా రాణీ .... ....
అతడు : నీ మెత్తమెత్తని ఒడిలో పవళిస్తాను
నీ నునువెచ్చని ఊపిరిలో పులకిస్తాను ||నీ మెత్త||
ఆమె : నీ మను పారని నొసట నేను ముద్దవుతాను
నీ కనుపాపల తోడుగా జీవిస్తాను
అతడు : జీవితాన చీకటంతా చెదరిపోవాలి
ఆమె : చెదరిపోని మమతలు మనకు వెలుగు కావాలి
రాజా .... ఓ నా రాజా ....
ఆమె : నీ ఎదలోపలి దీపాన్నై నే వుంటాను
నా కథ నడిపే నాయకుడై నీవుంటావు ||నీ ఎద||
అతడు : నా చిరకాలపు కోరికనై నీ వుంటావు
నీ పరువానికి పండుగనై నే వుంటాను
ఆమె : మల్లెపూల మనసులనే అల్లుకుంటాము
ఎల్లలన్నీ తుడిచివేసి నిలుచుకుంటాము
రాణీ ... ఓ నా రాణీ .... ||కోటి||

పాట 6 ** రచన సి. నారాయణరెడ్డి
పాడినవారు: బాలు, వాణీజయరాం

అతడు : ఓయమ్మో - పిల్లంటె పిల్లకాదు, ఆహా
ఒళ్ళంటె ఒళ్ళు కాదు
గజనిమ్మ పండు, ముత్యాల చెండూ -
ఆమె : ఓయమ్మో ... చెండూ .... ||ఓయమ్మో||
అతడు : కొట్టాను రేసులు ఇన్నాళ్ళు, నన్నే
కొట్టేసె రవ్వారు నీ కళ్ళు - పడక పడక పొరపడ్డాను
పిడుగు చిక్కుల్లో పడ్డాను
ఆమె : వలవిసిరిన చోటే పడ్డావులే శేఠ్
బుడిబుడి చేతులతో - దినం నీతో కొడుతుండీ జాలీ
లాలితో .... లాలితో ....
ఓ.... మై కేర్ యు ఆర్ సేఫ్ విత్ మి.... ||ఓయమ్మో||
ఆమె : వచ్చారు ఎందరో మొనగాళ్ళు, తెగ
మెచ్చారులే నా అదికాళ్ళు - అందరినీ వద్దన్నాను
ఒక నీకే నీకే నా ముద్దన్నాను -
అతడు : ఎవరికి అందాలో వారికే అందేను నీ ముద్దు
నాటిన ఆ ముద్దూ మన ప్రేమకు తుదిహద్దు
లాలితో .... లాలితో ....
ఓ.... జూలీ యు ఆర్ సేఫ్ విత్ మి ||ఓ యమ్మో|| **

## తెరముందు

ఆంధ్రుల అభిమాన అందాల నటుడు

**శోభన్ బాబు - జయసుధ**

**సత్యనారాయణ - రావుగోపాలరావు**

కె.కె. శర్మ, సాక్షిరంగారావు, శరత్‌బాబు

కేస రామారావు, చలపతిరావు, కొమ్మినేని, లలితబాబు

చిడతల అప్పారావు, సూర్యచంద్రరావు

శాస్త్రి రమణమూర్తి, వి. యల్. నరసింహం

**అంజలీదేవి - రోజారమణి - జయమాలిని**

అపర్ణ, బేబీరోహిణి, సుచిత్ర

రమామాలిని, వరలక్ష్మి

అతిథినటులు :

**జగ్గయ్య - కాంతారావు - అల్లు రామలింగయ్య**

నిర్మాత :

**ఎ. లక్ష్మీకుమార్ (B. E)**

దర్శకత్వం :

**కె. రాఘవేంద్రరావు (B. A.)**

విడుదల : **లక్ష్మీ ఫిలింస్**

## తెర వెనుక

కథ : సలీం - జావేద్

మాటలు : సత్యానంద్

పాటలు : ఆచార్య ఆత్రేయ, ఆరుద్ర, డా॥ సి. నారాయణరెడ్డి

నేపథ్యం : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం,
వాణీ జయరాం

సంగీతం : చక్రవర్తి

నృత్యం : తార

స్టంట్స్ : మాధవన్

స్టిల్స్ : శ్యామ్‌కుమార్

కాస్ట్యూమ్స్ : కృష్ణ

మేకప్ : అప్పారావు, గోపాలరావు, నాయుడు, [illegible]

డ్రెస్సు : కోలగిరి గోపాలరావు

అసోసియేట్ డైరెక్టర్ : ఎ. కె. [illegible]

కళ : మాధవన్న

ప్రొడక్షన్ కంట్రోలర్ : టి. రామారావు

అసిస్టెంట్ డైరెక్టర్స్ : యం. రామకృష్ణ, టి. ఆనంద్
ఎస్. సూర్యారావు

ఆఫీస్ ఇన్‌ఛార్జ్ : శాస్త్రి రమణమూర్తి

పబ్లిసిటీ ఇన్‌ఛార్జ్ : కొమ్మినేని జనకీబాబు

పబ్లిసిటీ : లక్ష్మీ పబ్లిసిటీస్

పబ్లిసిటీ డిజైన్స్ : ఈశ్వర్

నిర్మాణ నిర్వహణ : శాస్త్రి వర్మ కేశవ్, వి. యల్. నరసింహం

డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ :
వి. యస్. ఆర్. స్వామి (W. I. C. A)

కెమెరామెన్ : గోపాలరెడ్డి

శ్రీ పద్మనాభ విజయవాడ-3


ఎ.లక్ష్మీకుమార్
కె.రాఘవేంద్రరావు
సంగీతం:చక్రవర్తి